ఈ–పేపర్ తెలుగు డైలీ 8PM

# ఇయ్యాల్టి NEWS

Local 2 GlobaL

https://epaper.eyyaltynews.in/

శుక్రవారం, జూన్ 12, 2026

## గర్జించుకుంట వస్తున్న రుతుపవనాలు.. దంచికొట్టనున్న వానలు!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 12:** రాష్ట్రవ్యాప్తంగా రుతుపవనాలు గట్టిగ విస్తరిస్తుండడంతో వాతావరణం ఒక్కసారిగా గిర్రున తిరిగింది. కాసేపట్లోనే పలు జిల్లాల్లో ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన ముసురు వాన పడేటట్లు ఉన్నాయని, కొన్ని చోట్ల తీవ్రమైన తుపాన్లు కూడా వచ్చే ఛాన్స్ ఉందని తెలంగాణ వెదర్ టీం హెచ్చిరించిన్రు.. ప్రస్తుతానికైతే ఈ తుపాను దెబ్బ మంచిర్యాల, జగిత్యాల, పెద్దపల్లి జిల్లాల మీద గట్టిగ కనిపిస్తుంది. అక్కడ ఆల్రెడీ ఉరుములు, మెరుపులు ఊదరగొడుతున్నాయి. ఇక రాబోయే రెండు గంటల్లో ఇవి మెల్లగ భూపాలపల్లి, కరీంనగర్, వరంగల్ రూరల్, ములుగు జిల్లాలకు కూడా పాకే అవకాశం ఉంది. పక్క సిద్దిపేట, జనగామ దిక్కున మొదలైన కండ్లుగప్పే తుపాన్లు.. అట్నే ముందుకు సాగి యాదాద్రి భువనగిరి, మహబూబాబాద్ జిల్లాలను కూడా కమ్మేస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు. బయటకు వెళ్లేటోళ్లు జర భద్రం గురు!





రేవంత్ రెడ్డికే ఫ్యూచర్ లేదు..! ఇంకా ఫ్యూచర్ సిటీ ఎందీ? : కేటీఆర్ 2



కాంగ్రెస్‌కు షాక్.. మీనాక్షి నటరాజన్ అంశంలో జోక్యానికి సుప్రీం నో 2



రాజ్యసభకు ఖర్గే సహా 24 మంది ఎంపీలు ఏకగ్రీవంగా ఎన్నిక 2



కోర్టు మెట్లపై ఊహించని ట్విస్ట్.. విడాకుల కోసం వచ్చి ఒక్కటైన జంట..! 3

# గ్రేటర్ల డబుల్ బెడ్‌రూం ఇండ్ల పంపిణీ..

# ఇండ్లు ఖాళీగా పెడితే క్యాన్సలే!

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూన్ 12:** గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల పంపిణీకి రాష్ట్ర సర్కార్ కొత్త రూల్స్ తెచ్చింది. ఇళ్లు తయారై ఉన్నా.. కొంతమంది లబ్ధిదారులకు ఇంట్ల దిగకపోవడంతో అనర్హులైన వారికి ఏరిపారేసే పని మొదలైంది.

హైదరాబాద్, మేడ్చల్ జిల్లాల పరిధిలో సుమారు 15 వేల డబుల్ బెడ్‌రూం ఇండ్లు ఖాళీగా ఉన్నట్టు అధికారులు లెక్క తేల్చారు. ఈ ఇండ్ల కాలనీలకు ఐదు కిలీమీటర్ల సుట్టు పక్కల ఉండే పేద కుటుంబాలకే మొదటి ప్రయారిటీ ఇవ్వాలని సర్కార్ డిసైడ్ అయింది.

హౌసింగ్ శాఖల అధికారులు కలిసి గ్రౌండ్ లెవెల్‌లో సర్వే సురూ చేశారు. అస్సలు సొంత ఇల్లు లేనోళ్లకు, మునుపు ఎప్పుడూ సర్కార్ ఇండ్లు రానివాళ్లకే ఈసారి ఇండ్లు ఇయ్యనున్నారు. ఆల్రెడీ వెయిటింగ్‌లో ఉన్న ఎల్–2 లిస్టులోని పేదలకు కూడా పెద్దపీట వేయాలని చూస్తున్నారు.

### ఇండ్లు ఖాళీగా పెడితే కుదరదు.. నోటీసులు రెడీ!

ఇల్లు మంజూరైనా కూడా అందులో ఉండకుండా ఖాళీగా పెట్టిన లబ్ధిదారుల తీరుపై సర్కార్ సీరియస్ అయింది. అట్లాంటోళ్లకు లాస్ట్ అండ్ ఫైనల్

### ఐదు కిలోమీటర్ల లోపు ఉన్నోళ్లకే ఛాన్స్..



నోటీసులు అందించిన ఆఫీసర్లు గట్టిగా అనుకుంటున్నారు.

ఇండ్లలోకి రాకపోతే.. ఆ ఇండ్లను రద్దు చేసి, వేరే పేదోళ్లకు రాసియ్యాలని ఆర్డర్స్ వేశారు. ఇక మేడ్చల్ జిల్లా గండిమైసమ్మ, దుండిగల్ ఫేజ్–2 ఏరియాల్లో జరుగుతున్న ఇండ్ల పనులను హౌసింగ్ కార్పొరేషన్ ఎండీగౌతమ్, కలెక్టర్ మను చౌదరి స్వయంగా పరిశీలించారు. నిర్మాణంలో ఉన్న 6 వేలకు పైగా ఇండ్లను ఈ నెలాఖరుకల్లా కంప్లీట్ చేసి జనం చేతికి అందించనున్నరు.

### కాలనీల్లోనే మినీ రైతు బజార్లు, రేషన్ షాపులు!

డబుల్ బెడ్‌రూం కాలనీల జనాలకు తిప్పలు తప్పేలా సర్కార్ అన్ని సౌకర్యాలు కల్పిస్తోంది. కాలనీల్లోనే మినీ రైతు బజార్లు, షాపింగ్ కాంప్లెక్సులు, రేషన్ సరుకులను తీసుకురానుంది. ఆల్రెడీ ఖాళీగా ఉన్న కొన్ని షాపులను అధికారులు వేలం వేశారు, వాటిలోనే రైతుల బజార్లను స్టార్ట్ చేయబోతున్నారు. పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో రేషన్ ఇక్కడే ఇచ్చేలా ప్లాన్ చేస్తున్నారు.

### ఆక్రమణలపై నజర్.. హౌసింగ్ భూములకు పక్కా లెక్కలు!

ఇదే సమయంలో హౌసింగ్ బోర్డు భూములను కాపాడేందుకు సర్కార్ గట్టి నిఘా పెట్టింది. ఈ మధ్య కొన్ని చోట్ల సర్కార్ భూములు ఆక్రమణకు గురవుతున్నాయన్న కంప్లైంట్లు రావడంతో.. స్టేట్ వైడ్‌గా హౌసింగ్ బోర్డు ఆస్తులు చిట్టా తీస్తున్నారు. భూములు ఎక్కడెక్కడ ఉన్నాయి? ఎంత విస్తీర్ణంలో ఉన్నాయి? ఏ సర్వే నంబర్ల కింద ఉన్నాయా? ఎవరైనా కబ్జాలు చేశారా? అనే విషయాలపై కంప్లీట్ రిపోర్ట్ రెడీ చేస్తున్నారు. ఫ్యూచర్‌లో కబ్జాలకు తావులేకుండా, సర్కార్ ఆస్తులను కాపాడటమే తమ మెయిన్ ఎజెండా అని ఆఫీసర్లు చెప్తున్నారు.



# ముప్పై ఏండ్ల తిప్పలు తీరినయ్..

### అంబర్‌పేట్‌ల కొత్త సీసీ రోడ్డు షురూ చేసిన ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్!

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్‌పేట, జూన్ 12:** అంబర్‌పేట్ డివిజన్‌ని అనికేఫ్ చౌరస్తా నంచి వాటర్ వర్క్స్ గేట్ దాంక ఎప్పుడెప్పుడా అని ఎదురు చూసిన స్థానికులకు కొత్త సీసీ రోడ్డు ఇగ పైలం అయిపోయింది. రూ.84 లక్షలతోటి అద్దం లెక్క ముస్తాబు చేసిన ఈ రోడ్డును స్థానిక ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ మాజీ కార్పొరేటర్ విజయ్ కుమార్ గౌడ్ తో కలసి ఇయ్యాల ప్రారంభించారు. గడిచిన 30 ఏండ్ల సంది ఇక్కడి జనాలు రోడ్డు బాగాలేక నానా తిప్పలు పడ్డారు. వానొస్తే బురద, ఎండొస్తే దూళి.. గుంతల రోడ్డుతోటి నడుమలు ఇరిగిపోయేటంత పనయ్యేది. ఎట్టకేలకు ఈ కొత్త సీసీ రోడ్డు పడడంతో ఇక్కడి జనాల కష్టాలన్నీ తీరిపోయాయి. “ఇగ సదువుకునే పిల్లలు, ముసలోళ్లు ఏ రంధి లేకుండా నిమ్మలంగా నడుచుకుంటూ పోవచ్చు” అని స్థానికులు సంబురపడుతూ ఎమ్మెల్యేకు థాంక్స్ చెప్పిండ్రు. ఈ ఓపెనింగ్ ప్రోగ్రామ్‌లో ఏరియా లీడర్లు, కార్పొరేషన్ అధికారులు కలిసివచ్చి పాల్గొన్నరు



# హైమద్ నగర్ అంబర్‌పేట్‌లనే ఉంటది...

### సీఎం రేవంత్ రెడ్డితో మాట్లాడుతా:ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూన్ 12:** “హైమద్ నగర్ బస్తీ నంబర్ 9, 10 ఏరియాలు ఎట్టి పరిస్థితుల అంబర్‌పేట నియోజకవర్గంలోనే ఉంటయి. ఎక్కడికీ పోవు” అని ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ స్థానిక ప్రజలకు భరోసా ఇచ్చారు. గ్రేటర్ వార్డుల పునర్విభజన ల భాగంగా తమ ఏరియాను మల్కాజ్‌గిరి జోన్‌ని కలుపుకొని తెల్సి, గత మూడు రోజుల సంది ఇక్కడి జనాలు తాజా మాజీ కార్పొరేటర్ విజయ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున గొడవకు దిగారు. ఈ నిరసనల పంచాయితీతోటి అధికారులు మాజీ కార్పొరేటర్ పైన కేసులు కూడా పెట్టారు. ఈ ముచ్చట తెలుసుకున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్.. ఇయ్యాల విజయ్ కుమార్ గౌడ్‌తో కలిసి హైమద్ నగర్‌లో జనాల కష్టాలను అడిగి తెలుసుకున్నారు. త్వరలోనే తానే స్వయంగా సీఎం రేవంత్ రెడ్డితో మాట్లాడి ఈ సమస్యను సర్దుబాటు చేస్తానని హామీ ఇచ్చారు. లీడర్లపై పెట్టిన కేసుల ముచ్చట కూడా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ జగన్, సీఐ కిరణ్ కుమార్, ఎస్సై తరుణ్, డీ–లిమిటేషన్ అధికారులు, బీఆర్ఎస్ నాయకులు జాఫర్, మోసిన్, అజార్, శంషుద్దీన్‌తో పాటు బస్తీ జనాలు భారీగా ఉన్నారు.

## పుట్టినరోజును ఫీవర్ దవాఖానల జరుపుకున్న బండారు దత్తాత్రేయ..

### సేవలోనే సంతోషం ఉందన్న మాజీ గవర్నర్!




**ఇయ్యాల్టి న్యూస్, అంబర్‌పేట, జూన్ 12:** తన పుట్టినరోజు పండుగను పురస్కరించుకుని హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ నల్లకుంటలోని ప్రభుత్వ ఫీవర్ హాస్పిటల్‌ను విజిట్ చేసిండ్రు. అక్కడ అడ్మిట్ అయి ట్రీట్‌మెంట్ తీసుకుంటున్న రోగులను పరామర్శించి, వాళ్లకు పండ్లను పంచిపెట్టారు. వార్డులన్నీ తిరుగుతూ పేషెంట్ల హెల్త్ ఎట్లుందో అడిగి తెలుసుకున్న దత్తాత్రేయ.. వాళ్లంతా జల్దీ నిమ్మళం కావాలని కోరుకున్నారు. రోగమొచ్చి నప్పుడు గుండె ధైర్యం ఎంతో అవసరమని రోగులకు ధైర్యం చెప్పిండ్రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. “పుట్టిన రోజులని పైసలు తగలేసి ఆడంబరాలు చేసుకోవడం కంటే.. ఇట్ల ఆపదలో ఉన్నోళ్లకు సేవ చేస్తే దొరికే సంతోషమే వేరు” అని అన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరు తమ వంతుగా సాయం చేయడానికి ముందుకు రావాలని కోరారు.

పేదోళ్లకు మంచి వైద్యం అందించిన డాక్టర్లను, హాస్పిటల్ స్టాఫ్‌ను ఆయన మంచిగా మెచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ ఆర్ఎంఓ రామాంజనేయులుతో పాటు డాక్టర్లు, సిబ్బంది, పలువురు బీజేపీ నాయకులు ఉన్నారు.

### బండారు దత్తాత్రేయకు బర్త్ డే శుభాకాంక్షలు తెలిపిన బీజేపీ లీడర్ ఏడెల్లి అజయ్ కుమార్

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూన్ 12:** హర్యానా మాజీ గవర్నర్, సీనియర్ లీడర్ బండారు దత్తాత్రేయ పుట్టినరోజును పురస్కరించుకుని.. బీజేపీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏడెల్లి అజయ్ కుమార్ ఆయనకు ఘనంగా బర్త్ డే శుభాకాంక్షలు తెలిపారు. దత్తాత్రేయ గారి ఇంటికి వెళ్లిన అజయ్




కుమార్.. ఆయనకు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం ఇచ్చి పెద్ద ఎత్తున సన్మానించారు. దత్తన్న నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ లీడర్ వెంకటేశ్ కూడా ఉన్నారు.

## ఉప్పల్ స్కైవాక్ లిఫ్ట్‌ల చిక్కుకున్న యువకుడు..

### రెండు గంటల నరకం తర్వాత సేఫ్‌గా బయటికి!

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూన్ 12:** ఉప్పల్ స్కైవాక్ లిఫ్ట్ దగా చేయడంతో ఓ యువకుడు రాత్రంతా ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకుని గడిపిన ఘటన గురువారం రాత్రి జరిగింది. మహబూబ్‌నగర్‌కు చెందిన రాహుల్ (20) ఉప్పల్‌లోని ఓ హాస్టల్‌లో ప్రైవేట్ ఉద్యోగం చేస్తున్నాడు. రాత్రి 11 గంటల టైంలో డ్యూటీ అయిపోయాక రూమ్‌కు పోదామని స్కైవాక్ 6–బీ లిఫ్ట్ ఎక్కగా.. అది అకస్మాత్తుగా నడి మధ్యలోనే ఆగిపోయింది. దాంతో రాహుల్ లోపలనే చిక్కుకుపోయి ఆగమాగమయ్యాడు. సమాచారం అందుకున్న హైడ్రా, ఫైర్ సిబ్బంది, ఉప్పల్ పోలీసులు వెంటనే అక్కడికి చేరుకున్నారు. కానీ, లిఫ్ట్ తలుపులు రాకపోవడంతో టెక్నీషియన్‌ను పిలిపించి, రాత్రి 1:15 గంటల టైంలో.. అంటే దాదాపు రెండు గంటల తర్వాత రాహుల్‌ను సురక్షితంగా బయటకు తీశారు. లిఫ్ట్ నుంచి బయటపడ్డాక రాహుల్ ఏడుస్తూ.. “నేను హార్ట్ పేషెంట్‌ను, లోపల ఊపిరాడక సచ్చినంత పనైంది. టైంకి ఎవరూ రాలేదు” అని ఆవేదన పడ్డాడు. గతంలో కూడా ఈ స్కైవాక్ లిఫ్ట్‌లు గిట్లే ఆగిపోయిన దాఖలాలు ఉన్నాయని, ఇకనైనా అధికారులు కండ్లు తెరిచి ఇటువంటివి కాకుండా చూసుకోవాలని జనాలు మండిపడుతున్నారు.



## బీజేపీకి ఉత్తర కొరియా కిమ్ జాంగే ఆదర్శం..


### సీఎం రేవంత్ రెడ్డి గట్టి కౌంటర్!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 12:** ”ఇప్పుడున్న బీజేపీ లీడర్లకు మన దేశాలు ఉన్నోళ్లెవ్వరూ నచ్చతలేరు.. వాళ్లకు ఉత్తర కొరియా అధ్యక్షుడు కిమ్ జాంగ్ ఉనే అసలైన ఆదర్శం” అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గట్టిగా ఎద్దేవా చేశారు. కిమ్ ఎట్లనైతే నియంతలాగా పాలిస్తాడో.. ఇప్పుడు బీజేపీ లీడర్లు కూడా గట్లనే తయారయ్యారని అని ఉత్తర కొరియా ముచ్చట చెప్తూ సీఎం రేవంత్ రెడ్డి ఒక రేంజ్‌లో కౌంటర్లు వేశారు. “అక్కడ కూడా పేరుకు ఎన్నికల జరుగుతయి గానీ.. రిజల్ట్స్ మాత్రం ముందే కిమ్ ఏది చెప్తే అదే వస్తుంది. ఇప్పుడు మన దేశంలో కూడా బీజేపీ లీడర్లు గదే తీరుగ నడుచుకుంటున్నారు” అని. మధ్యప్రదేశ్ పాలిటిక్స్‌ను ఎత్తిచూపుతూ.. అక్కడ బీజేపీకి అసలు నంబర్ లేకపోయినా, మరి ఎందుకు పోటీకి పెట్టారో దమ్ముంటే చెప్పాలని సీఎం రేవంత్ రెడ్డి గట్టిగా డిమాండ్ చేశారు



## వాటర్ వర్క్స్ యూనియన్ లీడర్లకు మాజీ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ అభినందనలు

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్‌పేట, జూన్ 12:** ఇటీవలే జరిగిన వాటర్ వర్క్స్ ట్రేడ్ యూనియన్ ఎన్నికల్లో గెలిచిన కొత్త లీడర్లకు శుభాకాంక్షల తాకిడి నడుస్తోంది. ఈ ఎన్నికల్లో ప్రెసిడెంట్‌గా గెలిచిన మొగలి రాజిరెడ్డి, జనరల్ సెక్రటరీగా ఎన్నికైన రాఘవేంద్ర రాజ్‌లను హిమాయత్ నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసిండ్రు. వాళ్లకు బొకేలు ఇచ్చి, శాలువాలు కప్పి ఘనంగా అభినందనలు తెలిపారు. యూనియన్ లీడర్లుగా కార్మికుల సమస్యల పరిష్కారానికి మంచిగ పనిచేయాలని కోరారు. ఈ ముచ్చటలో లీడర్లు జి. రామన్ గౌడ్, పూర్ణచందర్, జైస్వాల్, శేఖర్, రాజేంద్ర గౌడ్, అశ్విన్ ఉన్నారు.



## భారీ లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు..
# సెన్సెక్స్ 1,695 పాయింట్లు పైకి..



**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 12:** భారతీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం భారీ లాభాలు చవిచూశాయి. ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్ ఏకంగా 1695 పాయింట్లు లాభపడింది. నిఫ్టీ కూడా అత్యధికంగా 461.30 పాయింట్లు పైకి ఎగసింది. ట్రేడింగ్ ఉదయం భారీ లాభాల్లో 74,709.27 పాయింట్ల వద్ద ప్రారంభమైంది. రోజంతా లాభాల్లోనే కొనసాగింది.ఒక దశలో సెన్సెక్స్ 75,608.02 పాయింట్ల గరిష్టాన్ని తాకింది. చివరకు 1695.40 పాయింట్ల లాభంతో 75,527.95 పాయింట్ల వద్ద ముగిసింది.

ఎన్ఎస్ఈ నిఫ్టీ కూడా రోజంతా లాభాల్లోనే కొనసాగింది. చివరకు 461.30 పాయింట్ల లాభంతో 23,622.90 పాయింట్ల వద్ద ముగిసింది.



## క్రికెట్ ఆడిన మల్లారెడ్డి..
### మేడ్చల్, శామీర్‌పేట ప్రాంతాలలో పాఠశాలల ప్రారంభోత్సవం

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూన్ 12:** మేడ్చల్ నియోజకవర్గంలో విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేసే దిశగా మాజీ మంత్రి మల్లారెడ్డి సరికొత్త అడుగులు వేశారు. స్థానిక విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా కొత్త విద్యా సంస్థలను ఆయన ప్రారంభించారు. మేడ్చల్, శామీర్‌పేట ప్రాంతాలలో నూతనంగా ఏర్పాటు చేసిన సీఎంఆర్, మల్లారెడ్డి పాఠశాల బ్రాంచ్‌లను మల్లారెడ్డి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి సరదాగా గడిపారు. వారితో క్రికెట్ ఆడి, అక్కడి వాతావరణంలో ఉత్సాహాన్ని నింపారు. విద్యార్థులను ప్రోత్సహిస్తూ మల్లారెడ్డి చేసిన సందడి అందరినీ ఆకట్టుకుంది.



## 'ప్రధాని నోరు విప్పాలి- రాజీపడ్డ వ్యక్తి
# దేశ ప్రజలను కాపాడలేరు'

### - మోదీపై రాహుల్ తీవ్ర విమర్శలు



**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 12:** ఒమన్ తీరంలో అమెరికా చేసిన దాడుల్లో ముగ్గురు భారత నావికులు మరణించిన నేపథ్యంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, మోదీ సర్కార్‌పై తీవ్ర విమర్శలు చేశారు. ఈ సున్నితమైన అంశంపై ప్రధాని నరేంద్ర మోదీ మౌనం వహించడాన్ని ఆయన తీవ్రంగా తప్పుపట్టారు. 'ప్రధాని నోరు విప్పాలి' అని డిమాండ్ చేశారు.

మోదీ రాజీపడ్డ ప్రధాని అని, అలాంటి వ్యక్తి భారతమాత బిడ్డలను రక్షించలేరని దుయ్యబట్టారు. ఎక్స్ వేదికగా మోదీపై విమర్శల వర్షం కురిపించారు. "అంతర్జాతీయ జలాల్లో కేవలం 3 రోజుల వ్యవధిలో, 3 నౌకలపై అమెరికా జరిపిన దాడుల్లో ముగ్గురు భారతీయులు ప్రాణాలు కోల్పోయారు.

మరి మన రాజీపడ్డ ప్రధాని ఏం చేస్తున్నారు? ఒక్క ముక్క కూడా మాట్లాడలేదు. ఏదైనా విదేశీ శక్తి ఒక భారతీయుడిని హత్య చేసినప్పుడు, దేశ ప్రధాని కచ్చితంగా తన గళం విప్పాలి. కానీ మోదీ ఒక్క మాట కూడా మాట్లాడకూడదని దేవుడు శాసించినట్లు ఉన్నాడు. వచ్చేవారం జరగనున్న జీ7 సదస్సులో, మన నావికుల హత్య జరిగిన కొన్ని రోజులకే, ప్రధాని మోదీ విదేశీ నేతలతో నవ్వుతూ, ఆలింగనం చేసుకుంటూ, ఒప్పందాలపై సంతకాలు చేస్తారు. కానీ మరణించిన ముగ్గురు భారతీయుల కోసం మాట్లాడడానికి ఆయన దగ్గర ఒక మాట కూడా ఉండదు. భారతమాత బిడ్డల ప్రాణాలు తీసిన వారిని ఎదిరించే ధైర్యం కానీ, బలం కానీ లేకపోవడం వల్లే, ఒక రాజీపడ్డ ప్రధాని మన దేశ బిడ్డలను రక్షించలేకపోతున్నామని రాహుల్ గాంధీ ఆరోపించారు.



## ఇరాన్‌తో
# డీల్ కుదిరింది..
### యూరోప్‌లో సంతకాలు: డోనాల్డ్ ట్రంప్

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 12:** ఇరాన్‌పై దాడుల్ని నిలిపివేస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. అయితే ఇరాన్‌తో శాంతి ఒప్పందం కుదిరినట్లు ఆయన పేర్కొన్నారు. త్వరలోనే దీనిపై రెండు దేశాల మధ్య ఎంవోయూ జరగనున్నట్లు చెప్పారు. అయితే ఈ వారాంతంలో యూరోప్‌లో ఆ అగ్రిమెంట్‌పై సంతకాలు జరిగే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. కానీ అమెరికా అధ్యక్షుడు చేసిన ప్రకటనను ఇరాన్ ఖండించింది. అమెరికాతో ఎటువంటి తుది నిర్ణయం జరగలేదని ఇరాన్ పేర్కొన్నది. ఒప్పందానికి చెందిన డాక్యుమెంట్లపై తుది సంతకాలు మరికొన్ని రోజుల్లో జరగనున్నట్లు ట్రంప్ తెలిపారు. ఇరాన్‌తో డీల్ చివరి దశలో ఉందని, లేదంటే భారీ దాడులు చేస్తామని ట్రంప్ వార్నింగ్ ఇచ్చిన విషయం తెలిసిందే.



## చట్టం అనే ముసుగులో కేంద్రం తీసుకొచ్చిన దొంగ దారి ఎస్ఐఆర్: మంత్రి పొంగులేటి

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూన్ 12:** ఎస్ఐఆర్ ఆనేది భయంకరమైన ఒక భూతమని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అభివర్ణించారు. చట్టం అనే ముసుగులో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన దొంగ దారి ఎస్ఐఆర్ అని తెలిపారు. శుక్రవారం ఖమ్మం జిల్లా ఏదులాపురంలో బూత్ లెవల్ ఏజెంట్ల సమావేశంలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడారు. అధికారులు ముందు ఓటు మ్యాపింగ్ చేస్తారని పేర్కొన్నారు. గ్రామంలో ఓట్లు తొలగించేటప్పుడు జాగ్రత్తగా ఉండాలంటూ బూత్ లెవల్ ఏజంట్లకు ఆయన స్పష్టం చేశారు. వివిధ కారణాలతో ఓట్లు తొలగిస్తారని బూత్ లెవల్ ఏజంట్లను అప్రమత్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ బలంగా ప్రాంతాల్లో ఓటర్ లిస్టు పేరుతో ఓట్లు తొలగిస్తారని ఆందోళన వ్యక్తం చేశారు.


# రేవంత్ రెడ్డికే ఫ్యూచర్ లేదు..!
### ఇంకా ఫ్యూచర్ సిటీ ఎందీ? : కేటీఆర్



**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూన్ 12:** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిదానికి సిట్ వేస్తుంది కదా.. ఆ పార్టీ నాయకురాలు మీనాక్షి నటరాజన్ అంశంపైన కూడా సిట్ వేయాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మీడియాతో కేటీఆర్ చిట్ చాట్‌లో తన అభిప్రాయాలను వెల్లడించారు. మీనాక్షి నటరాజన్‌ను రాజ్యసభకు వెళ్లకుండా అడ్డుకున్న అంశంపై ఆయన స్పందించారు. బీజేపీలో ఎవరికి ఫ్రెండ్స్ ఉన్నారో మీనాక్షి నటరాజన్ అంటే ఎవరికి కోపం ఉందో వాళ్లే కేసు గురించి ఎన్నికల కమిషన్‌కు చెప్పి ఉంటారన్నారు. రాహుల్ గాంధీ కాంగ్రెస్ పార్టీలో ఉన్న 'బ్లాక్ షీప్' (పార్టీ ద్రోహులు) ఎవరో కనుక్కోవాలి. కాంగ్రెస్ పార్టీ అంటేనే కంపు. అలాంటి కాంగ్రెస్ కంపులో ద్రోహాల పార్టీ అంశంలో మమ్మల్ని ఎందుకు లాగుతున్నారు? మీనాక్షి నటరాజన్ అంటే పడని వారే ఈ పని చేశారు. మీనాక్షి నటరాజన్‌కి తెలంగాణ కాంగ్రెస్‌లో ఎవరు వ్యతిరేకులో ప్రజలందరికీ తెలుసన్నారు.

## నియంత పాలనకు రోజులు దగ్గర పడ్డాయి: హరీశ్ రావు

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూన్ 12:** రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి పాలనపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి టి.హరీశ్ రావు మరోసారి నిప్పులు చెరిగారు. శుక్రవారం కరీంనగర్‌లోని హుజురాబాద్‌లో హరీశ్ రావు మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి నియంత పాలనకు రోజులు దగ్గర పడ్డాయని హెచ్చరించారు. ఈ సారి కాంగ్రెస్ పార్టీకి డిపాజిట్లు కూడా రావని జోస్యం చెప్పారు. తమిళనాడు, ఢిల్లీ, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో అక్కడి ప్రభుత్వాలు అధికారం కోల్పోయాయని గుర్తు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి.. జూబ్లీహిల్స్ ప్యాలెస్ చాలదని వంద కోట్ల రూపాయిలతో ఇంకో ప్యాలస్ నిర్మించారని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి ఇంటి సమీపంలో దిగడానికి హెలికాప్టర్ చాలదని ఐదు కోట్ల రూపాయిలతో ఎయిర్ బస్ తెచ్చుకుంటున్నారని మండిపడ్డారు. ఫుట్ బాల్ సోకుల కోసం మెస్సీకి రూ.100 కోట్లు ఖర్చు పెట్టారని ఆరోపించారు. అందాల పోటీల కోసం మరో రూ.100 కోట్లు ఖర్చు చేశారన్నారు. ఇతర రాష్ట్రాల్లో ఎన్నికలు జరిగితే ఇక్కడి నుంచి అక్కడికి మూటలు పంపటానికి నగదు ఉంటుందని ఆరోపించారు. కానీ విద్యార్థులు, రైతులకు ఇవ్వటానికి మాత్రం డబ్బులు ఉండవా? అంటూ సీఎం రేవంత్ రెడ్డికి హరీశ్ రావు చురకలంటించారు.



# కాంగ్రెస్‌కు షాక్..
### మీనాక్షి నటరాజన్ అంశంలో జోక్యానికి సుప్రీం నో

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 12:** మధ్యప్రదేశ్ రాజ్యసభ ఎన్నికల వ్యవహారంలో కాంగ్రెస్‌కు ఎదురుదెబ్బ తగిలింది. పార్టీ అభ్యర్థి మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరణ అంశంలో జోక్యం చేసుకోవడానికి సుప్రీంకోర్టు నిరాకరించింది. నామినేషన్‌ను రిటర్నింగ్ అధికారి తిరస్కరించిన తర్వాత న్యాయస్థానం నేరుగా జోక్యం చేసుకునే అవకాశం చాలా పరిమితమని స్పష్టం చేసింది.జస్టిస్ పీకే మిశ్రా, జస్టిస్ ఏఎస్ చంద్రుర్కర్‌లతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్‌ను విచారించింది.



నామినేషన్ తిరస్కరణపై అసంతృప్తి ఉంటే ఎన్నికల కమిషన్‌ను ఆశ్రయించడమే సాధా రణంగా అందుబాటులో ఉన్న మార్గమని కోర్టు వ్యాఖ్యానించింది. రిటర్నింగ్ అధికారి నిర్ణయం తప్పుగా ఉన్నప్పటికీ ఆ దశలో కోర్టు జోక్యం చేసుకోవడం సాధారణం కాదని పేర్కొంది. దీంతో నటరాజన్ తరఫున సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వీ చేసిన వాదనలను కోర్టు అంగీకరించలేదు.మీనాక్షి నటరాజన్ నామినేష న్ను, తెలంగాణలో నమోదైన ఓ కేసు వివరాలను అఫిడవిట్‌లో వెల్లడించలేదన్న కారణంతో రిటర్నింగ్ అధికారి తిరస్కరించిన విషయం తెలిసిందే. అయితే ఆ కేసులో కేవలం నోటీసులు మాత్రమే జారీ అయ్యాయని, దర్యాప్తు లేదా ఛార్జిషీట్ దశకు వెళ్లలేదని కాంగ్రెస్ వాదిస్తోంది. అలాంటి పరిస్థితిని పూర్తి స్థాయి క్రిమినల్ కేసుగా పరిగణించి నామినేషన్‌ను తిరస్కరించడం సరికాదని సింఘ్వీ కోర్టుకు వివరించారు.

## హైదరాబాద్ పర్యనటలో రాజ్ నాథ్ సింగ్ .. ఘన స్వాగతం పలికిన బీజేపీ నేతలు


**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూన్ 12:** రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ హైదరాబాద్లో పర్యటిస్తున్నారు. రెండు రోజులు పర్యటనలో భాగంగా బేగంపేట విమానాశ్రయానికి చేరుకున్న ఆయనకు బీజేపీ నాయకులు రాంచందర్‌రావు, జి. కిషన్ రెడ్డి, బండి సంజయ్ కుమార్ తోపాటు పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు. ఎన్డీయే ప్రభుత్వ పాలన పూర్తయిన సందర్భంగా సికింద్రాబాద్‌లో నిర్వహించిన 'ప్రబుద్ధ వర్గ సమ్మేళన్'కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. డీఆర్‌డీఎల్, డీఆర్‌డీఓ కాంప్లెక్స్‌ను సందర్శించి అక్కడ ఒక నూతన కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం సాయంత్రం ఎయిర్ ఫోర్స్ ఉన్నతాధికారులతో సమావేశమై పలు కీలక అంశాలపై సమీక్ష నిర్వహించారు. రాత్రి ఆయన ఎయిర్ ఫోర్స్ అకాడమీలోనే బస చేయనున్నారు. పర్యటన రెండో రోజు కేంద్ర మంత్రి ఎయిర్ ఫోర్స్ అకాడమీలో జరిగే కంబైన్డ్ గ్రాడ్యుయేట్ పరేడ్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొననున్నారు. ఈ సందర్భంగా శిక్షణ పూర్తి చేసుకున్న అధికార కేడెట్లకు అభినందనలు తెలియజేయనున్నారు. పరేడ్ కార్యక్రమం ముగిసిన అనంతరం రాజ్‌నాథ్ సింగ్ ఢిల్లీకి తిరుగు ప్రయాణం కానున్నారు. కేంద్ర రక్షణ మంత్రి పర్యటన నేపథ్యంలో హైదరాబాద్, సికింద్రాబాద్ ప్రాంతాల్లో భద్రతా ఏర్పాట్లను అధికారులు మరింత కట్టుదిట్టం చేశారు.





## భార్యతో గొడవపడి పిల్లలతో కలిసి నీటిలో దూకిన భర్త.. చివరికి..

**ఇయ్యాల్టి న్యూస్, సంగారెడ్డి, జూన్ 12:** జిల్లాలో తీవ్ర విషాదకర ఘటన చోటుచేసుకుంది. కుటుంబ కలహాల కారణంగా ఓ తండ్రి తన ఇద్దరు బిడ్డలతో కలిసి నిజాంసాగర్ ప్రాజెక్ట్ బ్యాక్ వాటర్‌లో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటనకు సంబంధించిన వివరాల్లోకి వెళితే.. సంగారెడ్డి జిల్లా నిజాంపేట్ మండల కేంద్రానికి చెందిన కృష్ణ (32) అనే వ్యక్తికి తన భార్య సవితతో గొడవ జరిగింది. తీవ్ర మనస్తాపానికి గురైన కృష్ణ తన ఐదేళ్ల కూతురు అనన్య, ఎనిమిదేళ్ల కుమారుడు రక్షిత్‌లతో కలిసి నిజాంసాగర్ ప్రాజెక్ట్ బ్యాక్ వాటర్ వద్దకు చేరుకుని ఒక్కసారిగా నీటిలోకి దూకేశాడు. గమనించిన బాధితుడి బంధువులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు, రెస్క్యూ టీమ్ రంగంలోకి దిగి బ్యాక్ వాటర్‌లో గాలింపు చర్యలు ప్రారంభించారు. కాగా, ఈ గాలింపు చర్యల్లో ఐదేళ్ల చిన్నారి అనన్య మృతదేహం లభించగా, తండ్రి కృష్ణ, కుమారుడు రక్షిత్ ఆచూకీ ఇంకా లభ్యం కాలేదు. ఈ ఘటనతో మృతుల స్వగ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి.



## రాజ్యసభకు ఖర్గే సహా 24 మంది ఎంపీలు ఏకగ్రీవంగా ఎన్నిక

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 12:** రాజ్యసభకు ఈనెల 18న ఎన్నికలు జరగాల్సి ఉండగా దీనికి ముందే పోటీ లేకుండా 24 మంది పెద్దల సభకు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, బీజేపీ జాతీయ కార్యదర్శి తరుణ్ చుగ్ తదితరులు ఏకగ్రీవంగా ఎన్నికైన వారిలో ఉన్నారు. మొత్తం 27 రాజ్యసభ స్థానాలకు ఎన్నికలు జరగాల్సి ఉండగా వీటిలో 24 స్థానాలకు ఫలితాలు ప్రకటించారు. గెలుపొందిన అభ్యర్థులకు విన్నింగ్ సర్టిఫికేట్లను రిటర్నింగ్ అధికారులు అందజేశారు. రాజ్యసభలో ఎన్డీయే సంఖ్యాబలం 16 కాగా, తాజాగా మరో ముగ్గురు గెలవడంతో ఆ బలం 19కి చేరింది. కాంగ్రెస్ 5 సీట్లు గెలుచుకోగా, నాలుగు సీట్లు ఇంతకు ముందే ఆ పార్టీకి ఉన్నాయి. దీంతో రాజ్యసభలో కాంగ్రెస్‌కు ఒక సీటు మాత్రమే పెరిగింది. ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి వైఎస్ఆర్ కాంగ్రెస్ ఈ ఎన్నికల్లో 3 సీట్లు కోల్పోయింది. ఒడిశా మాజీ ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ సారథ్యంలోని బిజూ జనతాదళ్ సైతం తన సీట్లు బీజేపీకి కోల్పోయింది. బీజేపీ అభ్యర్థి దేబాశిష్ సమంతరాయ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సమంతరాయ్ మే 26న బీజేడీ రాజ్యసభ పదవి వదిలి బీజేపీలో చేరారు. తిరిగి బీజేపీ నుంచి రాజ్యసభ ఎంపీగా ఎన్నికయ్యారు.



ఇయ్యాల్టి NEWS
Local 2 GlobaL
https://epaper.eyyaltynews.in/


# అన్నీ కుదిరాయి... 'ఓజీ2' వస్తోందట!




**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 12:** పవర్ స్టార్ పవన్ కల్యాణ్ అభిమానులకు చిత్ర యూనిట్ తీపి కబురు అందించింది. ఆయన కథానాయకుడిగా నటించిన బ్లాక్ బస్టర్ హిట్ 'దే కాల్ హిమ్ ఓజీ' (ఓజీ) చిత్రానికి సీక్వెల్ రాబోతున్నట్లు అధికారికంగా ధ్రువీకరించారు. ఈ ప్రాజెక్టుపై దర్శకుడు సుజీత్ విదేశీ పర్యటన నుంచి తిరిగి వచ్చిన తర్వాత చర్చలు ప్రారంభిస్తామని పవన్ కల్యాణ్ సొంత నిర్మాణ సంస్థ 'పవన్ కల్యాణ్ క్రియేటివ్ వర్క్స్' గురువారం వెల్లడించింది. "ఇచ్చిన మాట ప్రకారం ఆయన వస్తారు.. సమయం ఆయనే నిర్ణయిస్తారు. సుజీత్ విదేశాల నుంచి తిరిగి రాగానే #OG2 గురించి చర్చిస్తాం" అని నిర్మాణ సంస్థ సోషల్ మీడియా వేదికగా ప్రకటించింది. ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రిగా పవన్ కల్యాణ్ బాధ్యతలు చేపట్టిన నేపథ్యంలో, ఆయన సినిమాలకు విరామం ఇస్తారంటూ వస్తున్న ఊహాగానాలకు ఈ ప్రకటనతో తెరపడింది.



## ట్రెండీ ఔట్‌ఫిట్స్‌తో ఎట్రాక్ట్ చేస్తున్న బెంగాలీ బ్యూటీ మోనమీ ఘోష్




**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 12:** ప్రపంచం చిన్నదైపోతోంది. టాలెంట్ ఉన్నవారు ఎక్కడున్నా... హైలెట్ అవుతున్నారు. మోనమీ ఘోష్ ఇప్పుడిప్పుడే దేశం మొత్తాన్నీ ఆకర్షిస్తోంది. దేశంలో ముంబై, కేరళ, తెలుగు అమ్మాయిలు ఎలా స్పెషల్ ఎట్రాక్టివో... బెంగాలీ అమ్మాయిలు కూడా అంతే. వాళ్లలో మోనమీ ఘోష్... ఎప్పుడూ నవ్వుతూ నవ్విస్తూ ఉంటుంది. ఈ బ్యూటీ... ట్రెండీ ఔట్‌ఫిట్స్‌తో ఆకట్టుకుంటోంది.



## గ్రీన్ ఔట్‌ఫిట్‌లో సంయుక్త మ్యాజిక్..

### నడుముపై చేతులు వేసి..

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 12:** నటి సంయుక్త సోషల్ మీడియాలో షేర్ చేసిన లేటెస్టు ఫోటోలు వైరల్ అవుతున్నాయి. గ్రీన్ కలర్ డ్రెస్‌లో ఆమె దేవకన్యలా మెరిసిపోతోంది. నడుముపై చేతులు వేసి, సైడ్ ప్రొఫైల్‌తో ఆమె ఇచ్చిన పోజులకు కుర్రాళ్లు ఫిదా అవుతున్నాయి.



## బాబోయ్.. హాట్ అందాలతో సెగలు పుట్టిస్తున్న కృతి సనన్..

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 12:** కృతి సనన్ తన హాట్ అండ్ బోల్డ్ లుక్స్‌తో ఇంటర్నెట్‌ను షేక్ చేస్తోంది. గ్లామరస్ ఔట్‌ఫిట్‌లో మెరిసిపోతూ సెగలు పుట్టిస్తున్న ఈ ముద్దుగుమ్మ ఫోటోలు ఇప్పుడు వైరల్ అవుతున్నాయి. ఈ స్టన్నింగ్ బ్యూటీ తన కిల్లర్ ఫిగర్, ట్రెండీ స్టైల్‌తో కుర్రకారుకు నిద్ర లేకుండా చేస్తోంది. కేవలం బిగ్ స్క్రీన్ పైనే కాదు, ఇలాంటి క్రేజీ ఫోటోషూట్స్‌తోనూ కృతి తన రేంజ్ చూపిస్తోంది. స్టైలిష్ గా కనిపిస్తూనే హాట్ టచ్ ఇచ్చిన ఈ పిక్స్ చూసి నెటిజన్లు ఫిదా అవుతున్నారు!



## 9 సీట్ల బండిలో 40 మంది జర్నీ....

### షాకైన జనాలు.. నెట్టింట్లో వైరల్..!


**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్ జూన్ 12:** బీహార్ రోడ్లపై ట్రాఫిక్ నియమాలను తరచుగా ఉల్లంఘిస్తుంటారు. కానీ నలంద జిల్లాలో జరిగిన ఒక సంఘటన ఓవర్‌లోడింగ్ విషయంలో అన్ని రికార్డులను బద్దలు కొట్టింది. కేవలం 9 నుంచి 10 మంది మాత్రమే కూర్చోగల ఒక 'మ్యాజిక్' వాహనంలో 40 మందికి పైగా కిక్కిరిసి ప్రయాణిస్తుండగా కనిపించింది. ఆ వాహనం ఆసుపత్రి వద్దకు చేరుకుని, ప్రయాణికులు కిందకు దిగుతుండగా అక్కడున్న జనం షాకయ్యారు. గురువారం బీహార్‌షరీఫ్ మోడల్ హాస్పిటల్ ప్రాంగణంలో ఈ సంఘటన జరిగింది. ఒక మ్యాజిక్ వ్యాన్ అకస్మాత్తుగా ఆసుపత్రి గేటు వద్ద ఆగింది. వాహనంలో సుమారు 20 నుండి 25 మంది కూర్చుని ఉన్నారు. మిగిలిన ప్రయాణికులు వ్యాన్ పైకప్పుపై ప్రయాణిస్తూ, వెనుక బంపర్‌ను పట్టుకుని వేలాడుతున్నారు. ఆ మాయా వ్యాన్‌లో ప్రయాణిస్తున్న వారందరూ హర్నౌత్ నగర పంచాయతీకి చెందిన పారిశుధ్య కార్మికులే. తమ సహోద్యోగులలో ఒకరిపై దాడి జరగడంతో అతను తీవ్రంగా గాయపడ్డాడని వారు వివరించారు. చికిత్స కోసం అతడిని బీహార్ షరీఫ్ మోడల్ ఆసుపత్రిలో చేర్పించారు. గాయపడిన తమ సహోద్యోగి పరిస్థితి గురించి తెలుసుకోవడానికి, ఆ పారిశుధ్య కార్మికులందరూ ఒకే వాహనంలో హర్నౌత్ నుండి బీహార్ షరీఫ్‌కు ప్రయాణించారు. అధిక లోడుతో ఉన్న ఈ వాహనం అంత దూరం ఎలా ప్రయాణించింది. మార్గమధ్యంలో ఏ పోలీసు అధికారి కూడా దానిని ఎందుకు ఆపలేదు? అని నెటిజన్లు ప్రశ్నిస్తున్నారు.

### ఈసారి 10 కాదు, ఏకంగా 14 జట్లు..

## 2027 వన్డే వరల్డ్ కప్ డేట్స్ వచ్చేసాయ్!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్ జూన్ 12:**

క్రికెట్ ప్రపంచంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన మెగా టోర్నీ.. ఐసీసీ పురుషుల వన్డే వరల్డ్ కప్?కు సంబంధించిన కీలక అప్‌డేట్ వచ్చేసింది. 2027లో జరగబోయే ఈ ప్రతిష్టాత్మక టోర్నమెంట్ తాత్కాలిక తేదీలు, వేదికలను ఐసీసీ సిద్ధం చేసింది.



ఇఎస్పిఎన్ క్రిసిన్ఫో నివేదిక ప్రకారం.. ఈ మెగా టోర్నీ 2027 అక్టోబర్ 4 నుంచి నవంబర్ 21 వరకు నిర్వహించేలా షెడ్యూల్ ఖరారైంది. గత మే నెలలో అహ్మదాబాద్‌లో జరిగిన ఐసీసీ బోర్డు సమావేశంలో ఈ తేదీలపై ప్రాథమిక అంగీకారం కుదిరింది. దీనిపై పూర్తి స్థాయి అధికారిక ముద్రను ఈ జూలైలో ఎడిన్‌బర్గ్‌లో జరగబోయే ఐసీసీ వార్షిక జనరల్ మీటింగ్‌లో వేయనున్నారు. ఈ 2027 వన్డే ప్రపంచకప్‌కు బహుళ దేశాలు ఆతిథ్యం ఇస్తున్నాయి. సౌతాఫ్రికా, జింబాబ్వే, నమీబియా దేశాలు సంయుక్తంగా ఈ టోర్నీని నిర్వహించనున్నాయి. మొత్తం జరగబోయే 54 మ్యాచ్‌లలో ఎక్కువ మ్యాచులు సౌతాఫ్రికాలోనే జరగనున్నాయి. అక్కడ కనీసం 8 వేర్వేరు వేదికలలో 41 మ్యాచ్‌లను ప్లాన్ చేశారు. ఇక జింబాబ్వేలోని హరారే స్పోర్ట్స్ క్లబ్, బులవాయోలోని క్వీన్స్ క్లబ్, విక్టోరియా ఫాల్స్ సహా 3 వేదికల్లో 8 నుంచి 10 మ్యాచ్‌లు జరగనున్నాయి. మిగిలిన మూడు మ్యాచ్‌లకు నమీబియా ఆతిథ్యం ఇవ్వనుంది. 2003 తర్వాత ఆఫ్రికా ఖండంలో జరుగుతున్న మొదటి పురుషుల వన్డే వరల్డ్ కప్ ఇదే కావడం విశేషం.



## పాలిటిక్స్ కోసం సినిమాలకు రాఘవ లారెన్స్ గుడ్ బై.!

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 12:**

ప్రముఖ నటుడు, దర్శకుడు రాఘవ లారెన్స్ త్వరలోనే రాజకీయాల్లోకి అడుగు పెట్టబోతున్నారని టాక్ గట్టిగా వినిపిస్తోంది. ముఖ్యంగా తమిళనాడు రాజకీయాల్లో వేగంగా ఎదుగుతున్న విజయ్ పార్టీలోకి రాఘవ లారెన్స్ ఎంట్రీ ఇస్తారని అంటున్నారు. మొదట జూన్ 11న ఈ విషయంపై అధికారిక ప్రకటన చేయాలని ప్లాన్ చేసినప్పటికీ, లెజెండరీ డైరెక్టర్ భారతీరాజా మృతి నేపథ్యంలో ఆయనకు గౌరవంగా ఆ ప్రకటనను జూన్ 12కి వాయిదా వేశారు. ఇక రాజకీయాల్లోకి వచ్చిన తర్వాత పూర్తిగా సినిమాలకు గుడ్‌బై చెప్పే ఆలోచనలో లారెన్స్ ఉన్నట్లు మరో వార్త వైరల్ అవుతోంది. సేవా కార్యక్రమాలు, ప్రజలతో దగ్గరగా ఉండే స్వభావం ఉన్న లారెన్స్‌కు పాలిటిక్స్ కొత్త కాదని ఆయన అభిమానులు అంటున్నారు. తమిళనాడు సీఎం విజయ్ పార్టీ ద్వారా ప్రజాసేవలో మరింతగా ముందుకు వెళ్లాలని, ఒక బలమైన రాజకీయ నాయకుడిగా ఎదగాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలుస్తోంది. లోకేష్ కనగరాజ్ బ్యానర్‌లో బెంచ్ సినిమా షూటింగ్‌తో బిజీగా ఉన్న లారెన్స్..జూన్ 10తో తన షెడ్యూల్ పూర్తి చేసుకున్నారు. ఇక ఆయన నెక్స్ట్ టార్గెట్ పాలిటిక్సేనా అనే క్యూరియాసిటీ అందరిలోనూ ఉంది.

## చుక్కల డ్రెస్‌లో చందమామలా...

### అందాలు చూపిస్తున్న అషురెడ్డి..

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 12:**

తాజాగా నటి అషురెడ్డి లాంగ్ ఫ్రాక్‌లో తన అందాలు ఆరబోస్తూ ఫోటోలకు ఫోజులిచ్చింది.





## కోర్టు మెట్లపై ఊహించని ట్విస్ట్..

### విడాకుల కోసం వచ్చి ఒక్కటైన జంట..!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్ జూన్ 12:** విడాకులు అప్లై చేశారు.. కట్నం కేసు పెట్టారు.. కానీ హాస్పిటల్‌లో జరిగిన ఆ ఒక్క సంఘటనతో కథ మొత్తం మారిపోయింది! ఢిల్లీకి చెందిన శిఖ సింగ్, సౌరభ్‌లకు 2020లో పెళ్లయింది. అయితే, పెళ్లైన కొద్దిరోజులకే మనస్పర్థలు రావడంతో ఇద్దరూ విడిపోయారు. అంతేకాదు, భర్తపై శిఖ వరకట్న వేధింపుల కేసు కూడా పెట్టింది. ఈ కేసుల కోసం కోర్టుల చుట్టూ తిరుగుతూ శిఖ తండ్రి ఆర్థికంగా పూర్తిగా చితికిపోయారు. ఆ మానసిక ఆందోళనతోనే ఆయనకు గుండెపోటు వచ్చింది. పైసా లేక కుటుంబం దిక్కుతోచని స్థితిలో ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్చగా... విషయం తెలిసిన భర్త సౌరభ్ పగ, ప్రతీకారాలను పక్కనబెట్టాడు. ఆసుపత్రికి చేరుకుని, తన మామను ప్రైవేటు ఆసుపత్రికి వెంటనే తరలించి, సొంత డబ్బులతో వైద్యం చేయించి ప్రాణాలు కాపాడాడు. అల్లుడి పెద్ద మనసును చూసి భార్య కుటుంబం కరిగిపోయింది. తాజాగా విడాకుల కేసు విచారణకు కోర్టుకు హాజరైన ఈ జంట... లాయర్లు, జడ్జిల ముందే ఒకరినొకరు హత్తుకుని కన్నీళ్లు పెట్టుకున్నారు. విడిపోవడానికి వచ్చిన వాళ్లు, ఒక్కటవుతూ కోర్టు మెట్లే దిగారు. ప్రస్తుతం దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతోంది. ఇది నెటిజన్లు సైతం "ప్రేమకు మించిన న్యాయం లేదు" అంటూ ఎమోషనల్ అవుతున్నారు.

## చేపల కూర టేస్టీగా లేదని తిట్టినందుకు... భార్య ఎంత పనిచేసిందంటే...?

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్ జూన్ 12:** ఇష్టంగా తిందామని భర్త చేపలు తెచ్చాడు.. గర్భిణీ అయిన తన భార్య వంట చేసింది.. అనంతరం భర్త తినడానికి వచ్చాడు.. తింటూ.. చేపల కూర రుచిగా చేయలేదని భర్త భార్యను తిట్టాడు.. దీందో మనస్తాపం చెందిన గర్భిణీ ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది.

ఈ షాకింగ్ ఘటన తమిళనాడులోని నామక్కల్ జిల్లాలో చోటుచేసుకుంది.. నామక్కల్ పరమతివెల్లూరు సమీపంలో ఉన్న ఓలపాలయం పంచాయతీలోని కళిమేడు ప్రాంతానికి చెందిన రైతు నవలాడి నాచియప్పన్ గత కొన్నెళ్ల నుంచి పట్టు పురుగుల పెంపకం చేస్తున్నాడు.. సెరికల్చర్ పనుల కోసం.. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రానికి చెందిన తిలక్‌నాయక్, అతని భార్య మాధురి విశ్వకర్మ (20 సంవత్సరాలు) గత 6 నెలల్లో నవలాడి నాచియప్పన్ వద్ద పనిలో చేరారు.అయితే.. తిలక్‌నాయక్ – మాధురి విశ్వకర్మ ప్రేమించుకొని పెళ్లి చేసుకున్నారు. ఎంతో అన్యోన్యంగా ఉండేవారు.. ఈ క్రమంలోనే.. రైతు దగ్గర పనికి కుదిరారు.. ఆ భార్యాభర్తలు తోటలో పట్టు గూళ్లను సేకరించే పనిలో నిమగ్నమై అక్కడే ఉండేవారు. మాధురి విశ్వకర్మ ప్రస్తుతం 4 నెలల గర్భవతిగా ఉన్నారు.



ఈ పరిస్థితిలో, తిలక్‌నాయక్ మంగళవారం మధ్యాహ్నం భోజనం చేస్తూ.. "చేపల కూర ఎందుకు రుచిగా చేయలేదు?" అని తన భార్యను తిట్టి వెళ్ళిపోయాడు. దీంతో తీవ్ర మనస్తాపానికి గురైన మాధురీ విశ్వకర్మ, తన దుపట్టాతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది.రాత్రి పని ముగించుకుని ఇంటికి తిరిగి వచ్చిన తిలక్‌నాయక్, తన భార్య సీలింగ్‌కు వేలాడుతూ ఉండటాన్ని చూసి దిగ్భ్రాంతికి గురయ్యాడు.

ON BEHALFOF RRR MEDIA PRIVATE LIMITED. 2-3-603/49A, PATELNAGAR, AMBERPET, HYDERABAD.TELNGANA 500013..
EDITOR:RAMAN RAJU RATHNA.RNI NO:TG/2024/1093, Email:ramannews9@gmail.com Phone:9949152838,7013794396